RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## నేడు బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో పటాన్ చెరువులో సంపూర్ణ గీతా పారాయణం

**పటాన్‌చెరు-ప్రభాత సూర్యుడు:** నేడు (బుధవారం) పటాన్ చెరువు శాంతినగర్, శ్రీనగర్ కాలనీలో సంపూర్ణ గీతా పారాయణం ఉంటుందని పటాన్ చెరువు మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కే వాసుదేవరావు అన్నారు. బుధవారం ఇంటి నెంబరు 12-119/2 శ్రీ నగర్ కాలనీ నందు సంపూర్తి గీతా పారాయణం ఉంటుందని వాసుదేవరావు అన్నారు. అరుదుగా జరిగే సంపూర్తి గీతా పారాయణంకు బ్రాహ్మణ బంధువులు అందరూ హాజరై, గీతా పారాయణం లో ఉన్న గొప్ప విషయాలను తెలుసుకొని, హైందవ సంస్కృతిని ముందుకు తీసుకుపోయే యువతరానికి తెలుపాలిసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. నిష్టాతుడైన గిరిధర్ రావు దేశ్ పాండే యొక్క గీతా పారాయణం మనకు ఒక అదృష్టంగా భావించాలని అన్నారు. బ్రాహ్మణ సమాజ కుటుంబాలే కాకుండా ఇతర అన్ని కుటుంబాల వ్యక్తులు హాజరై గీతా పారాయణం లో పాల్గొన వలసిందిగా పటాన్చెరు మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కె వాసుదేవరావు అన్ని వర్గాల సామాజిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గురువారం శాంతినగర్ అయ్యప్ప పడిపూజకు అందరూ ఆహ్వానితులే

### పటాన్ చెరువు మాజీ వైస్ ఎంపిపి- గురుస్వామి - కొత్తకాపు రమా సంజీవరెడ్డి

**పటాన్‌చెరు-ప్రభాత సూర్యుడు:** గురువారం పటాన్ చెరువు శాంతినగర్ కాలనీలోని తమ ఇంటి ప్రాంగణంలో జరిగే అయ్యప్ప స్వామి మహా పడిపూజ కు అందరూ ఆహ్వానితులే అని పటాన్ చెరువు మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ గురుస్వామి కొత్తకాపు రమా సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం ప్రభాత సూర్యుడుతో మాట్లాడుతూ గత 33 సంవత్సరాల నుండి ఆనవాయితీగా అయ్యప్ప స్వామి పడిపూజలను నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. గురువారం తమ ఇంటి ప్రాంగణములో జరిగే అయ్యప్ప స్వామి పడి పూజకు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో సహా ఇతర ప్రముఖులు రానున్నారని అన్నారు. చాలా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ పడిపూజకు చాలామంది గురు స్వాములు రానున్నారని అన్నారు. చాలా నిష్ట,నియమాలతో నిర్వహిస్తున్న మహా పడిపూజకు అందరూ ఆహ్వానితులు లేనని అన్నారు. మంగళ వాయిద్యాలతో, గురుస్వాముల ఆశీర్వాదములతో " స్వామియే శరణం అయ్యప్ప శరణం శరణం అంటూ అయ్యప్ప మాలధార లైన, అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున వచ్చి భక్తి భజనలతో, భక్తులను పర్వసం లో ముంచి తేలనున్నారని అన్నారు.అయ్యప్ప నామ స్వరధ్వనులతో శాంతినగర్ కాలనీ అయ్యప్ప నామ స్మరణతో, కాలనీ మొత్తం అయ్యప్ప అయ్యప్ప అంటూ మారు మ్రోగ నున్నదని అన్నారు.తమ ఇంటి పక్కనే అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాదం ఉంటుందని భక్తులందరూ వచ్చి స్వామివారి తీర్థ,అన్న ప్రసాదములను స్వీకరించ గలరని అయ్యప్ప స్వామి భక్తులకు గురు స్వామి కొత్త కాపు రమా సంజీవరెడ్డి లు విన్నవించారు.



పటాన్ చెరువు శాంతినగర్‌లో గురువారం జరిగే అయ్యప్ప స్వామి మహా పడిపూజకు అందరూ ఆహ్వానితులే అంటూ స్వాగతిస్తున్న రమా సంజీవరెడ్డిలు


పటాన్ చెరువు ప్రభుత్వ జిల్లా పరిషత్తు బాలికల పాఠశాల లో గెలుపొందిన విద్యార్థినులకు పథకాలతో పాటు, ప్రశంసా పత్రాలను అందచేస్తున్న సత్య సాయి సేవ సమితి సభ్యులు బి ఆర్ కృష్ణారెడ్డి, జె రాములు కళాశాల బోధన సిబ్బంది

## వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పటాన్ చెరు విద్యార్థులు

**పటాన్‌చెరు-ప్రభాత సూర్యుడు:** పటాన్ చెరు సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పటాన్ చెరు పట్టణానికి చెందిన పలు పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇచ్చుట - క్షమించుట అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాఠశాల,కళాశాల విద్యార్థినులు చురుకుగా పాల్గొని తమ ప్రతిభ ను నిరూపించుకున్నారు. ఇదే విషయమై పటాన్చెరు జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేందర్ కౌర మాట్లాడుతూ.. పటాన్చెరు సత్యసాయి సేవా సమితి నిర్వహించిన వ్యాస రచన పోటీ లో తమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభను కనపరిచి నందుకు సంతోషంగా ఉన్నదని అన్నారు. ప్రతి నెల మొదటి మరియు మూడవ శని వారములలో 8,9తరగతుల విద్యార్థినులకు " సమాజ మానవీయ విలువల" గురించి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తామని అన్నారు. మంగళవారం తమ పాఠశాలకు సేవా సమితి వారు వచ్చి ప్రతిభ కనపరిచి గెలిచిన విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేశారని అన్నారు.సెప్టెంబర్ నెల లో పటాన్ చెరువు సత్యసాయి సేవా సమితి వారు తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషలలో నిర్వహించిన ఇచ్చుట- క్షమించుట, అనే టాపిక్ పై వ్యాసరచన పోటీ నిర్వహించిన దానిలో తమ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి బంగారము, రెండవ బహుమతి వెండి పథకాలను సాధించి, ప్రభుత్వ పాఠశాలకు గుర్తింపు తెచ్చినందుకు పాఠశాల విద్యా బోధకుల బృందం విద్యార్థినులకు అభినందనలు తెలుపు తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా కమిటీ సభ్యులు బి.ఆర్.కృష్ణారెడ్డి, జె. రాములు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాజేందర్ కౌర్, సహ ఉపాధ్యాయులు గిరిజ, కరుణ, రాజేశ్వరి, లక్ష్మీ గోదావరి, సలీమా, స్వామితదితరులు కలిసి బహుమతులతో పాటు ప్రతిభా పత్రాలను అందజేశారు.

## కుంట్లూరుకు హైడ్రా అధికారులు


### పెద్ద చెరువు కబ్జాకు గురవుతుందన్న ఫిర్యాదుతో హైడ్రా రాక.. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారుల సహకారంతో పెద్ద చెరువు సర్వే


కుంట్లూరు పెద్ద చెరువుకు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తున్న హైడ్రా అధికారి ఆదిత్య

**అబ్దుల్లాపూర్‌మెట్ - ప్రభాత సూర్యుడు:** రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరుకు మంగళవారం హైడ్రా అధికారులు వచ్చారు. కుంట్లూరు పెద్ద చెరువులో అక్రమంగా రోడ్లు వేస్తూ ఆక్రమిస్తున్నారన్న గ్రామస్తుడు కళ్లెం వెంకట్ రెడ్డి ఫిర్యాదుతో హైడ్రా ఇన్స్పెక్టర్ ఆదిత్య ఆధ్వర్యంలో పెద్ద చెరువును పరిశీలించి, అబ్దుల్లాపూర్ మెట్ మండల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సహకారంతో హైడ్రా అధికారులు పెద్ద చెరువును సర్వే నిర్వహిస్తున్నారు.

**పెద్ద చెరువు గుండా రోడ్లు**

'రక్షించే వాడే బక్షించినట్లుగా'.. ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులే ఏకంగా చెరువు భూముల్లోనే రోడ్లు వేసుకునేందుకు తీర్మానాలు చేస్తున్నారని ఫిర్యాదుదారుడు కళ్లెం వెంకట్ రెడ్డి అన్నారు. సర్వే నెంబర్ 185 లోని పెద్ద చెరువు గుండా వ్యవసాయ భూముల్లోకి వెళ్లేందుకు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిల్ గత సంవత్సరం తీర్మానం చేసిందని, అందుకు కమిషనర్ రవీందర్ రెడ్డి ఆమోద ముద్ర వేశారని కళ్లెం వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూములను, చెరువులను, కుంటలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, ప్రభుత్వ అధికారులు మాత్రం చెరువుల గుండా రోడ్లు వేసుకునేందుకు ఆమోదం తెలుపుతున్నారని ఆరోపించారు. చెరువు భూముల్లో రోడ్డు వేసుకునేందుకు అధికారులు తీర్మానం ఎలా చేస్తారని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి పై హైడ్రా ఉన్నతాధికారులు విచారణ జరిపి, సస్పెండ్ చేయాలని ఫిర్యాదుదారుడు కళ్లెం వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు డిమాండ్ చేశారు.


సర్వే నెంబర్ 185, 233 ఇతర భూముల నుండి రోడ్డు వేసుకునేందుకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసుకున్న పత్రం

**పాత రోడ్లనే పునరుద్ధీకరణ**

గతంలోనే ఉన్నటువంటి రోడ్లను పునరుద్ధరణ చేసుకుంటున్నామని.. ఎక్కడ కూడా చెరువు భూముల గుండా రోడ్లు వేయడం లేదని స్థానిక రైతులు చామ ప్రతాప రెడ్డి, చామ కృష్ణారెడ్డి, చామ విజయ శేఖర్ రెడ్డిలు తెలిపారు. వ్యవసాయ భూముల్లోకి వెళ్లేందుకే గతంలోనే ఉన్నటువంటి రోడ్లను పునరుద్ధరించు కుంటున్నామె తప్ప, చెరువు భూముల్లో రోడ్లను వేస్తున్నారని తమపై వస్తున్న ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని వారు వివరించారు. నిష్పక్షపాతంగా హైడ్రా అధికారులు పెద్ద చెరువును సర్వే చేయడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఈ సందర్భంగా తెలిపారు.


సత్య సాయి సేవ సమితి వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన పటాన్ చెరువు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు. పథకాలతో, పాటు ప్రశంసా పత్రాలు

## ధనము కాదు.. మానవ విలువలు ముఖ్యం

### పటాన్ చెరువు సత్య సాయి సేవ సమితి

**పటాన్‌చెరు-ప్రభాత సూర్యుడు:** సభ్య సమాజంలో ధనము కాదు ముఖ్యమని, మానవ విలువలే అతి ముఖ్యమని పఠాన్ చెరువు సత్య సాయి సేవ సమితి సభ్యులు అన్నారు. సత్యసాయి 99వ జన్మదిన సందర్భంగా సమితి సభ్యులైన బి రామకృష్ణ రెడ్డి,కే జగన్ మోహన్ రెడ్డి, జయ రాములు, కే బల్వంత్ రెడ్డి, ఆధ్యాత్మిక సమన్వయకర్త శ్రీరాములు, వై రవికుమార్, లు మాట్లాడుతూ సత్య సాయి 99 జన్మదిన సందర్భంగా తమ సేవా సమితి తరపున పటాన్ చెరువు పట్టణంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. పట్టణంలో సత్య సాయి సేవ సమితి సభ్యులం "ధనము శాశ్వతము కాదు మానవ విలువలు పెంపొందించుకోవడం" అనే టాపిక్ పై పట్టణ వ్యాప్తంగా వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని అన్నారు. పట్టణ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సమితి వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలో చురుగ్గా పాల్గొని ఇచ్చిన టాపిక్ పై వ్యాసాలు రాశారని అన్నారు. విజేతలుగా పటాన్ చెరువు ఏపీజే డాక్టర్ అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు అని అన్నారు. ఇదే విషయమై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వద్దూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి వారు ఆలోచింపచేసే టాపిక్ ను ఎత్తుకొని పట్టణంలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. వ్యాస రచన పోటీలో మొత్తం మూడు బహుమతులు తమ కళాశాల విద్యార్థులకు రావడం సంతోషంగా ఉన్నదని అన్నారు. గెలుపొందిన విద్యార్థులు బి సుభాష్, షరీఫ్ ఫాతిమా, సంతోష్, మేఘన జెస్సిక, మల్లీశ్వరిలకు బంగారు, వెండి, కాంస్య పథకాలతో పాటు, ప్రశంసా పత్రాలను సైతం, సత్య సాయి సేవ సమితి వారు విద్యార్థులకు అందించడం జరిగిందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటే విద్యార్థులలో నైపుణ్యం పెరిగి ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో ముందు ఉండడానికి బీజం వేసినట్లు అవుతుందని ప్రిన్సిపల్ వద్దూరి శ్రీనివాస్ అన్నారు.



## సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు)** మండల స్థాయి సీఎం కప్ క్రీడలను సోమవారం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో తాసిల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు, ఎంఈఓ ఎం .గురవయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, పీడీలు సీతారాం రెడ్డి ,బ్రహ్మారెడ్డి, రేణుక, ప్రకాష్ ,రాము, శోభన్ బాబు, మాతంగి.మట్టయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వే ను గ్రామపంచాయతీ కార్యదర్శులు నిబంధనల మేరకు సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో గిరిబాబు, తాసిల్దార్ ధ్రువ కుమార్ అన్నారు. మంగళవారం చిలుకూరు మండలం పరిషత్ కార్యాలయంలో ఇంద్ర మహిళ యాప్ సర్వే పై కార్యదర్శులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వే వచ్చిన ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేసి వాస్తవాలను ధ్రువీక రించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ జగదీష్, గ్రామపంచాయతీ కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో సభ్యత్వం అందజేస్తున్న సంఘం బాధ్యులు

**చిలుకూరు (ప్రభాత సూర్యుడు):** చిలుకూరు తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవిన్యూ సిబ్బందికి టిఆర్ ఈ ఎస్ ఏ సభ్యత్వను ఆ సంఘం జిల్లా బాధ్యులు ఆంజనేయులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధ్రువ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ కరుణ శ్రీ, ఆరే సీతయ్య, సీనియర్ అసిస్టెంట్ పుష్ప, విక్రమ్ కుమార్ ,హరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



